మే 30, 2003

## తక్కువ విలువ గల నాణేల ఆమోద యోగ్యత

5, 10, 20 పైసల ణానేలకు ఇక ఎంత మాత్రం చట్టబద్ధత లేదనే నెపంతో, తమ చెల్లింపుల లావాదేవీలలో (ప్రజలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు) వాటిని అంగీకరించడం లేదని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు, ఫిర్యాదులు బ్యాంకు దృష్టికి వచ్చాయి. ఈ నాణేల ముద్రణ, సరఫరాను నిలిపి వేసినప్పటికీ, భారత ప్రభుత్వం వీటిని చలామణి నుండి ఉపసంహరించుకోలేదని బ్యాంకు స్పష్టం చేస్తోంది. కనుక గతంలో జారీ చేసిన ఈ నాణేలకు చట్ట బద్ధత ఎప్పటిలాగే కొనసాగుతుందని, చెల్లింపు మారక వ్యవహారాల్లో వాటిని వాడుకోవచ్చని బ్యాంకు తెలిపింది. ఇటువంటి నాణేలను స్వీకరించడం బ్యాంకుల బాధ్యతనీ, వాటిని ఈ బ్యాంకులు తమ సమీపంలో గల రిజర్వు బ్యాంకు కార్యాలయంలో మార్చుకోవచ్చని బ్యాంకు పేర్కొంది.

**పి.వి.సదానందన్**
మేనేజర్

పత్రికా ప్రకటనః 2002 - 2003/1223